teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151
# తీన్మార్
నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక
ములుగు | సంపుటి : 03 | సంచిక : 376 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | సోమవారం | 20 మే 2024 | పేజీలు : 08 | వెల ₹5
Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## వరంగల్ జిల్లా ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త
### కొత్త ఎయిర్ పోర్ట్ నిర్మాణం విషయంలో కీలక నిర్ణయం



హైదరాబాద్, మే 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణ వరంగల్ జిల్లా ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. వరంగల్ లో కొత్త ఎయిర్ పోర్ట్ నిర్మాణం విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఎయిర్ పోర్ట్ అథారిటి ఆఫ్ ఇండియా అధికారులతో రేవంత్ బృందం చర్చలు జరపనుంది. వాస్తవానికి వరంగల్ లో కొత్త ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం

మిగతా 2 లో



## రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీకి సన్నాహాలు
### సమగ్ర రిపోర్ట్ కు అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం

పేదోళ్లకు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. రేషన్‌దుకాణాల్లో రాష్ట్ర రైతులు పండించిన సన్నబియ్యం అందించేందుకు ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై రిపోర్ట్ ఇవ్వాలని అధికారులను ఆదేశించినట్టు తెలిసింది.

హైదరాబాద్, మే 19 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో సన్నాలు, దొడ్డు రకం వరి ఏ మేరకు సాగవుతోంది, ఇప్పుడు రాష్ట్రంలో సన్నబియ్యం వినియోగం ఎంత, అనే వివరాలు సిద్ధం చేయాలని చెప్పినట్టు తెలిసింది. రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేయడం ద్వారా అటు రైతులకు మంచి ధర అందివ్వడమే కాకుండా ఇటు రేషన్‌కార్డు వినియోగదారులకు మేలు చేసినట్టు అవుతుందని సర్కారు భావిస్తోంది. ఫలితంగా రేషన్ బియ్యం రీసైక్లింగ్, అక్రమ రవాణాకు అడ్డు పడనుంది. రాష్ట్రవ్యాప్తంగా రేషన్‌షాపుల్లో ప్రతిఏటా దాదాపు


మిగతా 2 లో

డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహనదారులు మొన్నటి వరకు వాహనం బయటకు తీయాలంటేనే భయం భయంగా ఉండేది.. కారణం ఏడ ట్రాఫిక్ పోలీసులు, ఆర్టీఓ అధికారులు ఆపి ఫైన్ వేస్తారో అని. లైసెన్స్ తీసుకుందామంటే రోజు ఆర్టీఓ కార్యాలయాల్లో కిక్కిరిసే లైన్ తో జనాలు, పత్రాలు సమర్పించాలి, పరీక్ష రాయాలి, డ్రైవింగ్ టెస్ట్ చేయాల్సి ఉండడంతో చాలా మంది జంకుతున్నారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితికి గుడ్ బై చెప్పే కబురు ప్రభుత్వం వాహనదారులకు తెలియింది. డ్రైవింగ్ లైసెన్స్ జారిలో కొత్త నిబంధనలను అమలులోకి తీస్తున్నట్లు తెలిపింది. ఈ నిబంధనలు వాహనదారులకు సులభతరంగా ఉండనున్నాయి. కాగా కొత్త నిబంధనలు జూన్ 1న అమలుకాకున్నాయి.



# డ్రైవింగ్ లైసెన్స్‌కి కొత్త నిబంధనలు
### ఆర్టీఓ ఆఫీసుకు వెళ్లకుండానే టెస్ట్‌పాస్‌కు వెసులుబాటు

- ఆన్‌లైన్ ద్వారా లైసెన్స్ జారీతో వాహనదారులకు సులభతరం
- కొత్త నిబంధనలతో తగ్గనున్న పని భారం
- జూన్ 1న అమలులోకి రానున్న కొత్త రూల్స్



తెలంగాణ బ్యూరో, మే 19 (తీన్మార్ న్యూస్): డ్రైవింగ్ లైసెన్స్ జారీకి ప్రభుత్వం కొత్త నిబంధనలు తీసుకువస్తోంది. ఇప్పటి వరకు ఉన్న నింధనలలో కొన్నింటిని సవరించింది. డ్రైవింగ్ లైసెన్స్, ట్రైనింగ్ సంబంధించిన నిబంధనల్లో కీలక మార్పులు చేసింది. ఈ కొత్త రూల్స్ జూన్ 1, నుంచే అమలులోకి రానున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ నిబంధనల

## రాష్ట్ర కేబినెట్ సమావేశానికి సీఈసీ గ్రీన్ సిగ్నల్
### ఉమ్మడి రాజధాని, రైతుల రుణమాఫీ అంశాలకు బ్రేక్
### అత్యవసర అంశాలు, వాటిపై చర్చలు, నిర్ణయాలకు నో అబ్జక్షన్



రాష్ట్ర కేబినెట్ సమావేశం నిర్వహించుకోడానికి కేంద్ర ఎన్నికల సంఘం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే అత్యవసర విషయాలను మాత్రమే చర్చించాలని, ఎజెండాలో పేర్కొన్న ఉమ్మడి రాజధాని, రైతుల రుణమాఫీ అంశాలను ఇప్పుడే చర్చించుకోవద్దని స్పష్టం చేసింది. జూన్ 4 తర్వాత ఈ రెండు అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవచ్చని, అప్పటివరకూ కుదరదని క్లారిటీ ఇచ్చింది.

హైదరాబాద్, మే 19 (తీన్మార్ న్యూస్): కేవలం ప్రకృతి వైపరీత్యాలు, అత్యవసరమైన అంశాలు, వాటిపై చర్చలు, నిర్ణయాలకు మాత్రమే ఇబ్బంది లేదని స్పష్టం చేసింది. ఎన్నికల విధుల్లో ప్రత్యక్షంగ పాల్గొంటున్న ఆఫీసర్లు ఈ సమావేశానికి హాజరు కాకూడదని పేర్కొన్నది. కేబినెట్ సమావేశం నిర్వహించుకోడానికి ఈ నెల 16న రాష్ట్ర

మిగతా 2 లో

## సమస్యలను ప్రశ్నించే వాళ్లు ఉండాలా.. బ్లాక్ మెయిల్ చేసేటోళ్లా
### ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో ప్రజలను ప్రశ్నించిన కేటీఆర్



ఆలేరు, మే 19 (తీన్మార్ న్యూస్) వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆలేరులో జరిగిన సన్నాహక సమావేశంలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. ఇక్కడి కాంగ్రెస్ అభ్యర్థి జర్నలిజం ముసుగులో ఎన్ని బ్లాక్ మెయిల్ కార్యక్రమాలు చేసినా మనం పట్టించుకోలేదు. ప్రభుత్వంలో ఉండి ఐదునెలల్లో రేవంత్ రెడ్డి ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. అయినప్పటికీ సిగ్గు లేకుండా హామీలు అమలు చేశామంటూ రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నాడు. డిసెంబర్ 9 నాడే రుణమాఫీ చేస్తా అని చెప్పి మోసం చేసిన వ్యక్తిని శిక్షించాలా.. వద్దా.. రైతులు బిడ్డలు ఆలోచించాలె. రైతులు నాట్లు వేసే నాడు కాకుండా రైతులు ఓట్లు వేసే నాడు రైతుబంధు

మిగతా 2 లో



## రెండు జిల్లాల పేర్ల మార్పు యోచనలో తెలంగాణ సర్కార్
### మార్పులో పీవీ నరసింహారావు, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేర్ల వినికిడి

తెలంగాణ బ్యూరో, మే 19 (తీన్మార్ న్యూస్): పరిపాలన సౌలభ్యం కోసం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న 10 జిల్లాలను 33 జిల్లాలుగా విభజించింది. కొత్త జిల్లాల ఏర్పాటు ప్రక్రియలో భాగంగా కొత్త మండలాలు, రెవిన్యూ డివిజన్ల ఏర్పాటు విషయంలో ప్రజలు అనేక

మిగతా 2 లో



## కేజ్రీవాల్ నివాసంలో సీసీ టీవీ డీవీఆర్ స్వాధీనం చేసుకున్న పోలీసులు
### ఆమ్ ఆద్మీ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మాలివాల్‌పై దాడి కేసులో దర్యాప్తు


న్యూ ఢిల్లీ, మే 19 (తీన్మార్ న్యూస్): ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మాలివాల్‌పై దాడి కేసులో దర్యాప్తు జరుపుతున్న ఢిల్లీ పోలీసులు ఆదివారం ఉదయం సీఎం కేజ్రీవాల్ నివాసంలోని సీసీ టీవీ డీవీఆర్ ను స్వాధీనం చేసుకున్నారు. ఆ సీసీ కెమెరాలోని ఫుటేజ్ కేసు దర్యాప్తులో కీలకంగా మారే అవకాశం ఉంది. కాగా ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కేజ్రీవాల్ పీఏ బిభవ్ కుమార్‌ను

మిగతా 2 లో

## బీఆర్ఎస్ నేతల్ని కిడ్నాప్‌కి ప్రయత్నిస్తున్నారు
### అంటూ బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపణలు



.. వివరాలు 2లో



## యాదాద్రి ఆలయంలో భక్తులకు డ్రెస్ కోడ్ తప్పనిసరి
### భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించాలని నిర్ణయం
### జూన్ 1 నుంచి అమల్లోకి రానున్న డ్రెస్ కోడ్

.. వివరాలు 2లో

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి
### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు డిమాండ్



హైదరాబాద్, మే 19 (తీన్మార్ న్యూస్): అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు డిమాండ్ చేశారు. ఆదివారం జనగామా జిల్లా పాలకుర్తి మండలంలోని విస్నూర్, తొర్రూరు గ్రామాల్లో పర్యటించారు తడిసిన కల్లాల్లో తడిసిన

మిగతా 2 లో

## డాక్యుమెంట్స్ ఫేక్ అని నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా
### ఎమ్మెల్యే లక్ష్మణ్‌కు బీఆర్ఎస్ మాజీ మంత్రి మల్లారెడ్డి సవాల్
### ఇద్దరి మధ్య ముదురుతోన్న భూ వివాదం



మేడ్చల్, మే 19 (తీన్మార్ న్యూస్): మాజీ మంత్రి మల్లారెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ మధ్య మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ పరిధి సుచిత్రలోని భూ వివాదం మరింత ముదురుతోంది. భూమి నాదంటే నాదని

## రాష్ట్ర కేబినెట్ సమావేశానికి సీఈసీ గ్రీన్ సిగ్నల్

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం లేఖ రాసిందని గుర్తుచేసిన ఎలక్షన్ కమిషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ అవినాష్ కుమార్ ఆదివారం రాసిన రిప్లైలో పేర్కొన్నారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున అది పూర్తయ్యేంత వరకూ కేబినెట్‌లో చర్చించి నిర్ణయాలు తీసుకునే అంశాలకు ఇబ్బంది లేకుండా అత్యవసరమైన విషయాలపై చర్చకు ఎలాంటి అభ్యంతరం లేదని క్లారిటీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ఎజెండాలోని అంశాలను పరిశీలించిన తర్వాత జూన్ 2వ తేదీతో ముగుస్తున్న ఉమ్మడి రాజధాని అంశాన్ని, రైతులకు అమలు చేయాల్సిన రుణమాఫీ అంశాలను జూన్ 4 తర్వాత మాత్రమే డిస్కస్ చేయాలని స్పష్టం చేశారు. అందువల్ల ఈ రెండు అంశాలను లోక్‌సభ ఎన్నికలు, వాటి కౌంటింగ్ జూన్ 4న ముగిసేంత వరకు పక్కన పెట్టాలని, కేబినెట్ భేటీలో చర్చించి నిర్ణయాలు తీసుకోరాదని పేర్కొన్నారు.

## రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీకి సన్నాహాలు

మొదటి పేజీ తరువాయి

24 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఇప్పుడు కొత్త రేషన్‌కార్డులు ఇవ్వాలని నిర్ణయం తీసుకోగా ఈ కోటా మరికొంత పెరుగుతుందని భావిస్తున్నారు. దీంతో రానున్న ఖరీఫ్‌లో రాష్ట్ర రైతులతో పెద్ద ఎత్తున సన్నాలు సాగు చేయించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది. ఇందుకోసం తగిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే వ్యవసాయ శాఖకు ఆదేశాలు జారీచేసింది. ఖరీఫ్‌లో సాగయ్యే విస్తీర్ణాన్ని బట్టి రేషన్ షాపుల్లో ఈ ఏడాదిలో ఎప్పుడు సన్న బియ్యం పంపిణీ మొదలుపెట్టాలనే దానిపై నిర్ణయం తీసుకోనున్నారు. కాగా రాష్ట్రంలో దాదాపు 94 లక్షల తెల్ల రేషన్ కార్డులున్నాయి. ఇందులో మూడు కోట్లకు పైగా మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరి కోసం ప్రతి నెలా ప్రభుత్వం యావరేజ్‌గా 2 లక్షల టన్నుల బియ్యాన్ని కేటాయిస్తున్నది. అయితే ఈ బియ్యంలో రేషన్ కార్డుదారులు ప్రతినెలా 20 శాతం మేర తీసుకోవడం లేదని తెలిసింది. ఇక రేషన్ బియ్యం తీసుకున్నవారిలోనూ 50 శాతంలోపు మందే వీటిని తినడానికి వినియోగించుకుంటున్నట్టు అంచనా వేస్తున్నారు. మిగిలినవారు తాము కొన్న రేషన్‌బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌లో కిలోకు రూ.10, రూ.15 చొప్పున అమ్ముకుంటున్నారు. ఇవి రీసైక్లింగ్ అవుతున్నాయి. మరికొన్నిసార్లు రేషన్ బియ్యాన్ని అమ్మి బహిరంగ మార్కెట్‌లో రూ.40 – రూ.60 పెట్టి సన్న బియ్యాన్ని కొంటున్నారు. దీంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. ఇటు పేదలపైనా ఆర్థిక భారం పడుతున్నది. పైగా, రేషన్ బియ్యం భారీ మొత్తంలో పక్కదారి పడుతున్నదన్న ఆరోపణలున్నాయి. వ్యాపారులు ఈ బియ్యాన్ని లబ్ధిదారుల నుంచి కొని మిల్లర్లకు అమ్ముతున్నారన్న విమర్శలు ఉన్నాయి. మిల్లర్లు ఈ బియ్యాన్ని రీ సైక్లింగ్ చేసి సీఎమ్మార్‌లో ఎఫ్‌సీఐకి అంటగడుతున్నారని తెలుస్తోంది.

## సమస్యలను ప్రశ్నించే వాళ్లు ఉండాలా.. బ్లాక్ మెయిల్ చేసేటోళ్లా

మొదటి పేజీ తరువాయి

వేస్తున్నారు. ఇప్పటికీ కూడా రైతుల ధాన్యం కొంటలేరు. రైతులంతా తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చింది. ఐదు నెలల్లోనే రాష్ట్ర రైతాంగం మొత్తం ఆగమాగమయ్యే పరిస్థితి తెచ్చారు అని కేటీఆర్ అన్నారు. రైతు కూలీలు, కౌలు రైతులు, ఆటో డ్రైవర్లు ఇలా అన్ని వర్గాలకు సాయం చేస్తామన్నారు. రేవంత్ రెడ్డి కారణంగా 6 లక్షల మంది ఆటో డ్రైవర్ల బతుకులు ఆగమయ్యాయి. వాళ్ల సమస్యలను ప్రశ్నించే వాళ్లు ఉండాలా.. లేదంటే బ్లాక్ మెయిల్ దందాలు చేసేటోళ్లు ఉండాలా.. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను గల్లా పట్టి నిలదీసేందుకు రాకేష్ రెడ్డికి అవకాశం ఇవ్వాలె. ఆలేరులో మనం మంచి పనులు చేసినప్పటికీ స్వల్ప తేడాతో ఓడిపోయాం. దేశంలో ఏ రాష్ట్రంలో ఏ ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వనంత ఎక్కువ జీతం మనమే ఇచ్చాం. కానీ యూట్యూబ్ లలో ప్రభుత్వ ఉద్యోగులు మనకు దూరమయ్యే విధంగా ప్రచారం చేశారు. పదేళ్లలో కేసీఆర్ 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చారు. దేశంలోనే ఇలా ఉద్యోగాలు ఇచ్చిన మొనగాడు ఉన్నాడా అంటే సమాధానం లేదు. కానీ రాహుల్ గాంధీ, మోడీ కుక్కలు మాత్రం ఇక్కడ తప్పుడు మొరుగుడు మొరిగాయ్. రేవంత్ రెడ్డి వచ్చినంక 30 వేల ఉద్యోగాలు ఇచ్చిన అని చెప్పుకుంటున్నాడు. అని కేటీఆర్ విమర్శించారు. ఒక్క నోటిఫికేషన్ ఇవ్వకుండానే 30 వేల ఉద్యోగాలు ఇచ్చిన అని సిగ్గు లేకుండా చెప్పుకుంటున్నాడు. మంది పిల్లలను మా పిల్లలు అని చెప్పుకునే పరిస్థితి కాంగ్రెస్ ది. వాళ్లు ఇచ్చిన హామీలను గల్లా పట్టి అడిగేటోళ్లు ఉండాలె. రేవంత్ రెడ్డికి బాకా ఊదేవాళ్లు కాదు. రేవంత్ రెడ్డి మహిళలకు రూ. 2500, పెద్దమనుషులకు రూ. 4 వేలు అన్నాడు. ఎవరికైనా వచ్చాయా.. సిగ్గు లేకుండా రాహుల్, ప్రియాంక గాంధీలు మహిళలకు రూ. 2500 ఇస్తున్నామని చెబుతున్నారు. ఇక్కడ నిలబడ్డ కాంగ్రెస్ అభ్యర్థి, ఇక్కడి జిల్లా మంత్రి రైతుబంధు అడిగితే చెప్పుతో కొడుతా అన్నారు అని కేటీఆర్ గుర్తు చేశారు.

## రెండు జిల్లాల పేర్ల మార్పు యోచనలో తెలంగాణ సర్కార్

మొదటి పేజీ తరువాయి

ఆందోళనలు కూడా నిర్వహించారు. జిల్లాల ఏర్పాటు ప్రక్రియ హేతుబద్ధంగా లేదని గతంలో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ అభ్యతరం వ్యక్తం చేసింది. అదేవిధంగా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ కోసం కొట్లాడిన ప్రముఖుల పేర్లు, చారిత్రక నేపథ్యం కలిగిన ప్రాంతాల పేర్లను జిల్లాలకు నామకరణం చేశారు. అదే వారికి అసలైన నివాళి అంటూ గులాబీ బాస్ అధికారికంగా స్టేట్‌మెంట్ కూడా ఇచ్చారు. ఇందులో భాగంగా ఆసిఫాబాద్ జిల్లాకు గోండు వీరుడు కొమురం భీం పేరు, కొత్తగూడెం జిల్లాకు పుణ్యక్షేత్రం భద్రాచలం పేరును, భూపాలపల్లి జిల్లాకు తెలంగాణ ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ పేరు, గద్వాల జిల్లాకు శక్తిపీఠం జోగులాంబ పేరు, భువనగిరి జిల్లాలకు పుణ్యక్షేత్రం యాదాద్రి పేర్లను పెట్టారు. ఈ క్రమంలోనే అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ తాజాగా, రెండు జిల్లాల పేర్లను కూడా మార్చబోతున్నట్లుగా తెలుస్తోంది. అయితే, అందులో జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరును పెట్టబోతున్నట్లుగా తెలుస్తోంది. అదేవిధంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏదైనా ఒక జిల్లాకు భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరును పెట్టనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి సూచనాప్రాయంగా చెప్పినట్లుగా తెలుస్తోంది. దీంతో రాష్ట్రంలో రెండు జిల్లాల పేర్లు మార-ాబోతున్నాయనే విషయం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది.

## కేజ్రీవాల్ నివాసంలో సీసీ టీవీ డీవీఆర్ స్వాధీనం చేసుకున్న పోలీసులు

మొదటి పేజీ తరువాయి

పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. కేజ్రీవాల్ నివాసం నుంచే బిభవ్‌ను అరెస్ట్ చేసి తీసుకెళ్లారు. కాగా బిభవ్ అరెస్ట్‌పై ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా స్పందించింది. కేంద్రంలోని అధికార బీజేపీ కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని మండిపడింది. కేజ్రీవాల్‌ను మరో కేసులో ఇరికించడానికి బీజేపీ ప్లాన్ ప్రకారం స్వాతిమాలివాల్‌ను కేజ్రీవాల్ నివాసానికి పంపిందని ఆరోపించారు. కేజ్రీవాల్ కలువకపోవడంతో అతనిపై పీఏపై ఆరోపణలు చేసిందని విమర్శించారు. కాగా, సీఎం కేజ్రీవాల్‌ను కలిసేందుకు ఆయన నివాసానికి వెళ్లిన తనపట్ల ఆయన పీఏ దురుసుగా ప్రవర్తించాడని స్వాతిమాలివాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనను చెంపపై కొట్టాడని, కాలితో తన్నాడని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేసి, కేజ్రీవాల్ పీఏ బిభవ్ కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం కేజ్రీవాల్ నివాసంలో సీసీ కెమెరాను సీజ్ చేసి తీసుకెళ్లారు.

## వరంగల్ జిల్లా ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త

మొదటి పేజీ తరువాయి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య చర్చలు జరుగుతూనే ఉన్నాయి. కానీ అవి మాత్రం కొలిక్కి రాలేదు. ప్రస్తుతం తెలంగాణలో అధికారంలోకి కాంగ్రెస్ వచ్చింది. వరంగల్ లో ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని సీఎం రేవంత్ ఇటీవల ప్రకటించటంతో ఎయిర్ పోర్ట్స్ (ఏఏఐ) అధికారుల్లో కదలిక వచ్చిందని అంటున్నారు. వరంగల్ లో ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి వీలుగా ప్రస్తుతం ఉన్న 706 ఎకరాలకు అదనంగా మరో 253 ఎకరాలు కేటాయిస్తూ ఎన్నికల కోడ్ రాకముందే గత ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్ కు చెందిన జీఎంఆర్ ఎయిర్ పోర్ట్ తో పాటు రక్షణ మంత్రిత్వ శాఖ నుంచి సైతం అనుమతి తీసుకోవాల్సి ఉందని ప్రభుత్వ ఉత్తర్వుల్లో స్పష్టం చేసినట్లు వార్తలు వచ్చాయి. అయితే భూ కేటాయింపు ఉత్తర్వుల నేపథ్యంలో AAI అధికారుల వరంగల్ ఎయిర్ పోర్ట్ పరిస్థితులపై క్షేత్ర స్థాయిలో గత ప్రభుత్వ హయాంలోనే పరిశీలన చేసినట్లు వార్తలు వచ్చాయి. ఎయిర్ పోర్ట్ దశల వారీగా విస్తరించాలని గత ప్రభుత్వ నిర్ణయించింది.

# డ్రైవింగ్ లైసెన్స్‌కి “కొత్త” నిబంధనలు

మొదటి పేజీ తరువాయి

మార్పు అంశంపై ప్రభుత్వం ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఇకపై ఆర్‌టీఓ ఆఫీసుకు వెళ్లకుండానే డ్రైవింగ్ టెస్ట్ పాస్ కావొచ్చు.




**కొత్త నిబంధనల్లోని సమాచారం**

జూన్ 1న అమలు కానున్న కొత్త నిబంధనల ప్రకారం ఇకపై వాహనదారులు ప్రభుత్వ ప్రాంతీయ రవాణా కార్యాలయం (ఆర్‌టీఓ)లో డ్రైవింగ్ పరీక్షకు హాజరు కావాల్సిన అవసరం లేదు. ఆర్‌టీఓ ఆఫీసుకు వెళ్లడానికి బదులుగా మీరు ప్రైవేట్ ట్రైనింగ్ సెంటర్ల వద్ద డ్రైవింగ్ టెస్టుకు హాజరుకావచ్చు. వారు డ్రైవింగ్ పరీక్షలు నిర్వహించి వాహనదారుడికి ఓ సర్టిఫికెట్ ఇస్తారు. ఆ సర్టిఫికెట్ తీసుకుని ఆర్‌టీఓ ఆఫీసులో ఇవ్వాల్సి ఉంటుంది. దానితో పాటు పలు పత్రాలు సమర్పించాలి. ఈ నిబంధనల ముఖ్య ఉద్దేశం నేరుగా ఆర్‌టీఓ ఆఫీసులకు వెళ్లాల్సిన అవసరాన్ని తగ్గించడం. పూర్తిగా ఆన్‌లైన్ ద్వారా లైసెన్స్ జారీ చేయడం. దీని ద్వారా సమయం కలిసొస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. మ-రోవైపు కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ డ్రైవింగ్ శిక్షణా కేంద్రం ఏర్పాటుకు పలు నిబంధనలు పెట్టింది. లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ కోసం అయితే ఒక ఎకరం భూమి కలిగి ఉండాలని స్పష్టం చేసింది. అలాగే ఫోర్ వీలర్ శిక్షణ కోసం అయితే మరో 2 ఎకరాల భూమి అదనంగా ఉండాలని పేర్కొంది. అన్ని రకాల సౌకర్యాలు కలిగి ఉంటే వారికి ప్రభుత్వం లైసెన్స్ జారీ చేస్తుంది. అలాగే అందులో ఉండే ట్రైనర్లకు కనీసం హైస్కూల్ డిప్లొమా అర్హత తప్పనిసరి చేసింది కేంద్రం. కనీసం 5 ఏళ్ల డ్రైవింగ్ అనుభవం ఉండాలని నొక్కి చెప్పింది. బయోమెట్రిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సిస్టమ్స్ మౌలిక అంశాలపై అవగాహన ఉండాలని తెలిపింది. లైట్ మోటార్ వెహికల్ శిక్షణ 4 వారాల్లో లేదా కనీసం 29 గంటల్లో పూర్తి చేయాలని వివరించింది. అలాగే ఈ శిక్షణ రెండు విభాగాలుగా ఉండాలి. థియరీ కోసం 8 గంటలు, ప్రాక్టికల్ కోసం 21 గంటలు కనీసం కేటాయించాల్సి ఉంది. హెవీ మోటార్ వెహికల్స్ అయితే 38 గంటల కనీస శిక్షణ.. 8 గంటలు థియరీ ఎడ్యుకేషన్, 31 గంటలు ప్రాక్టికల్ శిక్షణ తప్పనిసరి. కొత్తగా లైసెన్స్ తీసుకునేందుకు యత్నించేవాళ్లు ఈ నిబంధనలు దృష్టిలో ఉంచుకోవాలని తెలిపింది.

## ట్విట్టర్ (X) వేదికగా కిషన్ రెడ్డి పై కేటీఆర్ తూటాలు

### కిషన్ రెడ్డి వ్యాఖ్యలకు కేటీఆర్ కౌంటర్

### ప్రకటన తప్ప ప్రజలకు ఒక్క పైస రాలేదని ఆరోపణలు

హైదరాబాద్, మే 19 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో ఎంపీ ఎన్నికలకు పోలింగ్ ముగిసినా పొలిటికల్ హీట్ మాత్రం ఇంకా తగ్గడం లేదు. పార్టీల మధ్య మాటల తూటాలు ఇంకా పేలుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. రూ.10 లక్షల కోట్ల నిధులు కేటాయించి వరంగల్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పాటుపడిందని కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు కేటీఆర్ ఆదివారం ట్విట్టర్ వేదికగా రియాక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ ను ప్రశ్నించారు. ఒక్క వరంగల్ జిల్లాకు రూ.10 లక్షల కోట్లు ఇచ్చారా అని ప్రశ్నించారు. ఉత్తుత్తి 20 లక్షల కోట్లు ఉద్దీపన ప్యాకేజీ ల మాదిరిగానే ఉంటుందని, ప్రధాని ప్రకటన తప్ప ప్రజలకు ఒక్క పైస రాలేదని ధ్వజమెత్తారు. కాగా శనివారం వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ పై ఎలక్షన్ సందర్భంగా కిషన్ రెడ్డి హనుమకొండలో జరిగిన ఓ ఆత్మీయ సమావేశానికి హాజరై మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటి సారిగా రామప్పకు యునెస్కో గుర్తింపు రావడానికి మోడీ కృషి చేశారని వెయి స్తంభాల గుడి కల్యాణ మండపం పనులు పునరుద్ధరించామని చెప్పారు. దేశంలో 7 మెగా టెక్స్ టైల్స్ ఉంటే అందులో ఒకటి వరంగల్ కు తీసుకువచ్చామని చెప్పారు. అలాగే రైల్వే వ్యాగన్ కు శంకుస్థాపన చేసుకుని పనులను వేగవంతంగా చేసుకుంటున్నట్లు తెలిపారు. ఈ వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందిస్తూ పై విధంగా ప్రశ్నించారు.




## బీఆర్ఎస్ నేతల్ని కిడ్నాప్ కి ప్రయత్నిస్తున్నారు


Harish Rao Thanneeru
@BRSHarish · Follow

పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్‌లో ఎలాగైనాసరే అవిశ్వాస తీర్మానం నెగ్గాలని కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లను కిడ్నాప్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఔటర్ రింగ్ రోడ్డుపై 20 కార్లతో వారిని వెంబడిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.

బీఆర్ఎస్··· Show more

8:29 PM · May 19, 2024

తెలంగాణ బ్యూరో, మే 19 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ కార్పొరేటర్లను కిడ్నాప్ చేసేందుకు కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారంటూ బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. ఈ విషయాన్ని ఎక్స్ (ట్విట్టర్) ద్వారా రాష్ట్ర డీజీపీ, రాచకొండ కమిషనరేట్ సీపీల దృష్టికి తీసుకెళ్లారు. పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్‌లో ఎలాగైనాసరే అవిశ్వాస తీర్మానం నెగ్గాలని కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లను కిడ్నాప్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఔటర్ రింగ్ రోడ్డుపై 20 కార్లతో వారిని వెంబడిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లపై జరుగుతున్న ఈ దాడిని బీఆర్ఎస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నాం. డీజీజీ, రాచకొండ కమిషనర్ వెంటనే బీఆర్ఎస్ కార్పొరేటర్లకు భద్రత కల్పించాలి. ప్రజాస్వామిక బద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులపై ఇలా దాడులకు పాల్పడడం గర్హనీయం. ఇలాంటి దాడులకు పాల్పడితే చూస్తూ ఊరుకోం అని హరీష్ రావు ట్వీట్ చేశారు.

## యాదాద్రి ఆలయంలో భక్తులకు డ్రెస్ కోడ్ తప్పనిసరి

యాదాద్రి, మే 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణలోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రమైన యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భక్తులకు ఇకనుంచి డ్రెస్ కోడ్ తప్పనిసరి కానుంది. నరసింహస్వామి దర్శనానికి వచ్చే భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించాలని యాదగిరిగుట్ట దేవస్థానం నిర్ణయించింది. వివిధ సేవల్లో పాల్గొనే భక్తులు తప్పనిసరిగా సంప్రదాయ దుస్తులు ధరించే నియమం జూన్ 1 నుంచి అమల్లోకి రానుంది. యాదాద్రి ఆలయ పునర్నిర్మాణం తర్వాత లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకునే భక్తుల సంఖ్య పెరుగుతోంది. ఆలయంలో ఇప్పటికే ఆలయ ఈవోతోపాటు సిబ్బంది కూడా డ్రెస్ కోడ్‌ను పాటిస్తున్నారు. హిందూ సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించేలా చర్యలు చేపట్టాలని యాదగిరిగుట్ట దేవస్థానం నిర్ణయించింది. నిత్య కల్యాణం, హోమం, జోడు సేవలు, శ్రీసుదర్శన నారసింహ హోమం, శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలు తదితర ఆర్జిత సేవల్లో పాల్గొనే భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించేలా నియమాన్ని అమలు చేయనుంది. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలోనే యాదాద్రిలో కూడా భక్తుల వీఐపీ బ్రేక్ దర్శనానికి డ్రెస్ కోడ్ తప్పనిసరి చేసింది. స్వామి వారి బ్రేక్ దర్శనానికి వచ్చే భక్తులకు తప్పనిసరిగా ఈ నిబంధన వర్తిస్తుందని, అదేవిధంగా సాధారణ ధర్మ దర్శనం క్యూలైన్‌లో వచ్చే భక్తులకు ఈ నియమం నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు యాదగిరిగుట్ట దేవస్థానం ఈవో భాస్కర్ రావు తెలిపారు. ఆలయంలో జూన్ 1 నుంచి డ్రెస్ కోడ్ నియమాన్ని కచ్చితంగా అమలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాగా, ఆలయంలో ఆధ్యాత్మికత, భక్తి భావాన్ని పెంచేందుకే ఇలాంటి నియమాలు అమలు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు యాదాద్రీశుడి క్షేత్ర మహత్యం తెలిపేలా సైన్ బోర్డులను ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు, బోర్డులోనే క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఫోన్‌లో తెలుగు, హిందీ, ఇంగ్లిష్ భాషల్లో క్షేత్ర మహత్యం వివరాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఈవో భాస్కర్ రావు తెలిపారు. జూన్ 1వ నుంచి అమలయ్యే సంప్రదాయ వస్త్రధారణకు భక్తులందరూ సహకరించాలని ఆయన కోరారు.

## హుజుర్ నగర్,కోదాడ నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీ



### తెలంగాణలో కాంగ్రెస్ పరంపర కొనసాగుతుంది

### తీన్మార్ మల్లన్నకు ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి:మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హుజుర్ నగర్, మే 19 (తీన్మార్ న్యూస్): గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, విద్యావంతుడు నిరుద్యోగులపాలిటీ ఆశాకిరణం తీన్మార్ మల్లనుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధఉత్తమ్ కుమార్ రెడ్డి గ్రాడ్యుయేట్ లను కోరారు. తీన్మార్ మల్లనను గెలిపిస్తే నిరుద్యోగులకు అండగాఉంటారని అన్నారు. పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న కెసిఆర్ నిరుద్యోగుల జీవితాల్లో చీకట్లు కమ్ముకునేలా చేశారని బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి పై ఒంటికాలు పై లేచి వారి అవినీతిని తెలంగాణ ప్రజలకు తెలియజేయడంలో ముందజలో ఉన్నారని అలాంటి మల్లన్నను పెద్దల సభకు పంపితే నిరుద్యోగుల కోసం శ్రమిస్తాడని అన్నారు. ఈకార్యక్రమంలో మఠంపల్లి మండల పార్టీ అధ్యక్షులు భూక్యా మంజునాయక్, గుండా బ్రహ్మారెడ్డి,గెల్లి అర్చన రవి, యారగని నాగన్న గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, సింగారపు అరుణ సైదులు, కిషోర్ రెడ్డి, తవిడబోయిన నాగేశ్వరారావు, మాఖం నరసింహారావు, బచ్చల కూరి బాబు, చిలక గురవయ్య, దేవపంగు ప్రసాద్, మేడి సామెల్, మతంగి జోజి, అమరారపు ప్రవీణ్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## డా. నరేందర్ మాతృమూర్తి శివైక్యం కాగా అండగా నిలిచిన ఫాకల్టీ

హన్మకొండ, మే 19 (తీన్మార్ న్యూస్): ఇటీవల కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ డా. నరేందర్ ఫ్యాకల్టీ ఇన్ టూరిజం కెయూ యొక్క మాతృమూర్తి శివైక్యం కావడం జరిగింది. ఈ అకాల సందర్భం వారిని కోలుకోలేని దుఃఖ సాగరంలో ముంచివేసింది. ఇట్టి విషయం తెలుసుకున్న తోటి టూరిజం ఫాకల్టీ డా. నరేందర్ కి అండగా ఉన్నాం అనే భావంతో వారిని కలిసి వారి మాతృమూర్తికి ఘన నివాళు ౣ అర్పించిన అనంతరం ఆదివారం ఆర్థికంగా (17500/) సహాయం అందచేయడం జరిగింది. అంతే కాకుండా మానసికంగా కొండంత ధైర్యం ఇస్తుంది అని భావిస్తూ మీరంతా మానవత్వం, సోదరభావంతో తోటి మనిషిని ఆదుకోవడంలో ముందు వరసలో వయసుతో సంబంధం లేకుండా గొప్ప గుణంతో ముందు వరుసలో ఉండడానికి ఫాకల్టీ సిద్దమైయ్యారు. డా. నరేందర్ అమ్మగారికి శాంతి చేకూరాలని వారంతా ప్రార్థించారు.



## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

మొదటి పేజీ తరువాయి

ధన్యాన్ని పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కష్టపడి పంటలు పండిస్తే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యంగా వహరిస్తుందని మండిపడ్డారు. వడ్లు కొనకపోవడం దుర్మార్గమని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వడ్లు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. లేదంటే అన్నదాతలతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## డాక్యుమెంట్స్ ఫేక్ అని నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా

మొదటి పేజీ తరువాయి

ఒకరికొకరు కౌంటర్లు ఇచ్చుకుంటున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే లక్ష్మణ్‌కు మల్లారెడ్డి సవాల్ విసిరారు. సుచిత్రలోని తన ల్యాండ్ డాక్యుమెంట్స్ ఫేక్ అని నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమని ఛాలెంజ్ చేశారు. భూ పత్రాలు సరైనవైతే రాజీనామా చేసేందుకు నువ్వు సిద్ధమా అని లక్ష్మణ్‌కు సవాల్ విసిరారు. నాది తప్పు అని నిరూపిస్తే అన్నీ వదిలేసి వెళ్లిపోతానని అన్నారు. వాళ్లవే అన్నీ ఫోర్జరీ డాక్యుమెంట్స్ అని మల్లారెడ్డి ఆరోపించారు. ఈ ఇష్యూపై సీఎం రేవంత్ రెడ్డి, రెవిన్యూ మంత్రి, సంబంధిత కలెక్టర్లను కలుస్తానని.. తన దగ్గరున్న ఒరిజినల్ డాక్యుమెంట్స్ అన్ని చూపిస్తానని స్పష్టం చేశారు.